


RNI : APTEL/2015/62250

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు వార పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 254 ఆదివారం | 28- 06 - 2026 | పేజిలు : 8 | వెల. 2/-









## శ్వేత విప్లవంలో...

# కల్తీ విప్లవం..!

ప్రతి ఉదయం ఇంటింటికీ చేరే పాలపై ఇప్పుడు అనుమానాల నీడ కమ్ముకుంటోంది.. తెల్లగా కనిపించే ప్రతి పాలు స్వచ్ఛమైనవే అన్న నమ్మకానికి గుంటూరులో జరుగుతున్న కల్తీ పాల వ్యాపారం గట్టి దెబ్బ కొడుతోంది.. లాభాల కోసం కొందరు వ్యాపారులు పాలల్లో నీరు కలపడం మాత్రమే కాకుండా, చిక్కదనం, తెల్లదనం కోసం వివిధ రకాల రసాయనాలు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఈ కల్తీపాలు చిన్నారులు, గర్భిణులు, వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు..
గుంటూరు సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పాల సేకరణ, ప్యాకింగ్, పంపిణీ జరుగుతున్నట్లు సమాచారం.. నాణ్యత పరీక్షలు లేకుండా వినియోగదారుల వద్దకు చేరుతున్న పాలపై ఆహార భద్రత శాఖ పర్యవేక్షణ బలహీనంగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. నిరంతర నిఘా లేకపోవడంతో కల్తీదారులు మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి..

- గుంటూరును ముంచెత్తుతున్న కల్తీ పాల దందా
- ప్రజల ఆరోగ్యంను గాలికొదిలిన వ్యాపారులు
- కాసుల కోసం ప్రాణాలతో చెలగాటం
- పసిపిల్లల నోట్లో 'కెమికల్' పాలు
- మొద్దు నిద్రలో ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం..!

క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్

### రసాయనాల 'రస'లీలలు!

సాధారణంగా పాలల్లో నీళ్లు కలపడం పాత పద్ధతి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. పాలు చిక్కగా కనిపించడానికి, ఎక్కువ రోజులు నిల్వ ఉండటానికి ప్రమాదకరమైన రసాయనాలను వాడుతున్నట్లు తెలిసింది.
పాలు తెల్లగా, చిక్కగా నురగ రావడానికి డిటర్జెంట్ సోప్స్, పాలు విరిగిపోకుండా ఉండటానికి యూరియాను విచ్చలవిడిగా వాడుతున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.
?అసలు ఆవు, గేదె పాలు లేకుండానే కెమికల్స్, వెజిటబుల్ ఆయిల్స్ కలిపి 'కృత్రిమ పాలు' తయారుచేసే ముఠాలు కూడా జిల్లాలో చాపకింద నీరులా విస్తరించాయనే విమర్శలు లేకపోలేదు.

### ఆరోగ్యం విలవిల

కల్తీ పాలు తాగడం వల్ల లివర్, కిడ్నీ, జీర్ణ సమస్యలు, కడుపు నొప్పులు, అలర్జీలు, మూత్రపిండాలు, కాలేయంపై ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంలో ఇది క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు ఘోషిస్తున్నారు.

### మొద్దు నిద్రలో ఫుడ్ సేఫ్టీ అధికారులు..

గుంటూరు ?జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
? ఏదైనా ఘటన జరిగితే మాత్రమే 'నామ్‌కే వాస్తే' తనిఖీలు చేయడం..
?శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపామని చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. ?నిఘా వ్యవస్థ లోపం వల్లే డెయిరీల పేరుతో, లూజ్ పాలు అమ్మే కేంద్రాల్లో యథేచ్ఛగా ఈ మాఫియా రెచ్చిపోతోంది. ?ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ రాయుళ్లపై కఠినమైన 'పి.డి యాక్ట్' నమోదు చేయాలని గుంటూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, కల్తీ కేంద్రాలను సీజ్ చేయకపోతే మున్ముందు గుంటూరు మెడికల్ హబ్‌గా కాదు.. రోగాల హబ్‌గా మారే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

---

# కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

## - కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు
## - విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ముగిసిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్



క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం సమన్వయంతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు తెలిపారు.
గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ఆర్థిక సౌజన్యంతో "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ డిజైనింగ్ అండ్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ మాలిక్యూల్స్ ఫర్ ఫ్యార్మాస్యూటికల్ అండ్ ఆప్టోఎలక్ట్రానిక్ అప్లికేషన్స్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సును శనివారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక వైద్య రంగ అభివృద్ధిలో మల్టీవైరల్ మాలిక్యూల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వివిధ రకాల వైరస్‌లను నియంత్రించడంతో పాటు సంక్లిష్ట వ్యాధుల నివారణలో కూడా వీటి ప్రాధాన్యం పెరుగుతోందని వివరించారు. వైద్య, ఔషధ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి సంబంధించిన రసాయన శాస్త్ర పరిశోధనలకు మరింత ప్రాధాన్యం పెరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరిశోధనల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరచాలని సూచించారు. ప్రత్యేకించి ఆరోగ్య రంగానికి సంబంధించిన పరిశోధనల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని, సమాజంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కొత్త తరహా ఔషధాల అభివృద్ధి, వ్యాధుల నివారణకు ఉపయోగపడే రసాయన సమ్మేళనాల తయారీ వంటి అంశాలపై పరిశోధనలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా, విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని, సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వినూత్న ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. యువ శాస్త్రవేత్తల పరిశోధనలు దేశ అభివృద్ధికి, ప్రజారోగ్య రంగ పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకు చెందిన డా. బి.ఎల్.ఎ. ప్రభావతి దేవి మాట్లాడుతూ భారతదేశంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన రంగాల్లో ఒకటిగా నిలిచిందని, రసాయన శాస్త్ర విద్యార్థులకు పరిశోధన, ఔషధ తయారీ, నాణ్యత నియంత్రణ, ప్రాసెస్ కెమిస్ట్రీ తదితర విభాగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.
ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ విద్యా, పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు 16 ఆహ్వానిత ఉపన్యాసాలు అందించగా, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు సమర్పించిన 90 పోస్టర్ ప్రజెంటేషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐఐఎస్ఈఆర్ తిరుపతికి చెందిన డాక్టర్ డా. ఏకాంబరం బాలరామన్, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డా. వెంకటరావు కోటగిరి, ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన డా. శ్రీరామ్ కన్వా గుండిమెడ, ఐఐఎస్సీ బెంగళూరుకు చెందిన డా. పి. రాజమల్లి, ఐఐసీటీ హైదరాబాద్‌కు చెందిన డా. బి.ఎల్.ఎ. ప్రభావతి దేవి తదితర ప్రముఖ శాస్త్రవేత్తలు సుస్థిర రసాయన శాస్త్రం, ఔషధ అణువుల రూపకల్పన, ఆప్టోఎలక్ట్రానిక్ పదార్థాలు, ఆధునిక సింథటిక్ విధానాలు, గ్రీన్ కెమిస్ట్రీ మరియు నూతన పరిశోధనా ధోరణులపై విశ్లేషణాత్మక ఉపన్యాసాలు అందించారు. ఈ ఉపన్యాసాలు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు నూతన ఆలోచనలకు, పరిశోధనా దిశలకు మార్గనిర్దేశం చేశాయి. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. సదస్సులో భాగంగా నిర్వహించిన పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# విద్యార్థుల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్.. వివేకానంద స్కూల్




క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ పోటీ ప్రపంచంలో పిల్లలను కేవలం మార్కుల యంత్రాలుగా మార్చకుండా, వారిని రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది వివేకానంద స్కూల్. అంకితభావం, క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు మారుపేరుగా నిలిచిన ఈ పాఠశాల, వందలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ తల్లిదండ్రుల నమ్మకమైన ఛాయిస్‌గా మారింది.

**ప్రిన్సిపాల్ రామకృష్ణ మాస్టారు అలుపెరుగని కృషి**

ఒక గొప్ప పాఠశాల వెనుక ఒక గొప్ప మార్గదర్శి ఉంటారు. వివేకానంద స్కూల్ సాధిస్తున్న విజయాల వెనుక ప్రిన్సిపాల్ రామకృష్ణ మాస్టారి కృషి ఎనలేనిది. కేవలం అడ్మినిస్ట్రేషన్‌కే పరిమితం కాకుండా, ప్రతి విద్యార్థి ప్రగతిని ఆయన స్వయంగా పర్యవేక్షిస్తారు. పాత పద్ధతులకు, ఆధునిక సాంకేతికతను జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధనా విధానాన్ని రూపొందించారు.

?ఉపాధ్యాయులను నిరంతరం ప్రోత్సహిస్తూ, స్కూల్లో ఆహ్లాదకరమైన, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని ఆయన సృష్టించారు.

?"విద్య అంటే కేవలం పుస్తకాల్లోని జ్ఞానం కాదు, అది జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇవ్వాలి."అనేది రామకృష్ణ మాస్టారు దృఢ సంకల్పం.

**సంస్కారం.. విలువలతో కూడిన విద్యా బోధన.. పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ**

ఈ రోజుల్లో ర్యాంకుల వెంట పడే స్కూళ్లే ఎక్కువ. కానీ వివేకానంద స్కూల్ ప్రత్యేకత వేరు. ఇక్కడ చదువుతో పాటు సంస్కారానికి, మానవీయ విలువలకూ సమాన ప్రాధాన్యత ఇస్తారు.

పెద్దలను గౌరవించడం, తోటివారికి సహాయం చేయడం, నైతిక విలువలు వంటివి విద్యార్థులకు చిన్నతనం నుంచే అలవాటు చేస్తారు. ?స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, దేశభక్తిని పెంపొందిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల తెలివితేటలకు పదును పెట్టేందుకు వివేకానంద స్కూల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. కేవలం అకడమిక్ సిలబస్ మాత్రమే కాకుండా.. వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తోంది. ఒలింపియాడ్స్‌డ సైన్స్ సబ్జెక్టులపై జాతీయ స్థాయిలో పట్టు సాధించడం. పిల్లల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను పెంచడం. నిరంతరం నిర్వహించే మాక్ టెస్టులు, ప్రత్యేక గైడెన్స్ వల్ల ఇక్కడి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ స్కూల్ కీర్తిని దశదిశలా చాటుతున్నారు.

?సురక్షితమైన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అన్నింటికీ మించి రామకృష్ణ మాస్టారి అద్భుత నాయకత్వం.. వివేకానంద స్కూల్‌ను విద్యాసంస్థలకే మకుటాయమానంగా నిలిపాయి. పిల్లల భవిష్యత్తును బంగారు బాటగా మార్చాలనుకునే ప్రతి తల్లిదండ్రులకు ఈ స్కూల్ ఒక చక్కని వేదిక. అందుకే ఇది కేవలం స్కూల్ కాదు.. పిల్లల భవిష్యత్తుకు నిజమైన కేరాఫ్ అడ్రస్!



# మంత్రి అనగాని తో ఆత్మీయంగా ఎమ్మెల్యే ప్రవీణ్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : రాష్ట్ర రెవెన్యూ శాఖ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్ తో ఆత్మీయంగా కలిశారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు విషయాలను రాష్ట్ర అభివృద్ధి గురించి పెద్దకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి గురించి మంత్రి తో చర్చించారు.

# ఆర్డీవో గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అమరావతి తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ విధి విధానాలపై అధికారులతో ఆర్డీవో చర్చించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డానియేలు, డిప్యూటీ తాసిల్దార్ రాజా, మరియు వీఆర్వోలు, అటెండర్లు రమేష్, చెర్రీ తదితరులు పాల్గొన్నారు

# వెదుళ్ళపల్లి ఆటోలకు గుర్తింపు నంబర్లు పంపిణీ ప్రయాణికుల భద్రతకు పోలీసుల వినూత్న చర్య





వెదుళ్ళపల్లి, జూన్ 27 (క్రైమ్ కౌంటర్): ప్రయాణికుల భద్రత, పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో వెదుళ్ళపల్లి పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఆదేశాలు, డీఎస్పీ చంద్రమౌళి సూచనలు, బాపట్ల సర్కిల్ సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు స్థానిక ఆటో స్టాండ్‌లో ఆటోలకు గుర్తింపు సీరియల్ నంబర్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆటోపై సీరియల్ నంబర్‌తో పాటు డ్రైవర్ ఫోటో, పేరు, ఫోన్ నంబర్, పోలీస్ వెరిఫికేషన్ వివరాలను ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేశారు. దీంతో ఆటో ఎక్కే ముందు ప్రయాణికులు డ్రైవర్ వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని పోలీసులు తెలిపారు.

ఈ విధానం ద్వారా ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మరింత భద్రతతో ప్రయాణించగలరని, అలాగే లైసెన్స్ లేని లేదా నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఆటోలు నడపకుండా అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఆటోల్లో మరిచిపోయిన బ్యాగులు లేదా విలువైన వస్తువులను ఆటో నంబర్, డ్రైవర్ వివరాల ఆధారంగా సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం కూడా ఉంటుందని వివరించారు.

ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ వెదుళ్ళపల్లి పోలీసులు చేపట్టిన ఈ వినూత్న చర్యపై స్థానికులు, ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.

# పత్తి పంటను పరిశీలించిన జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని కొలగోట్ల మరియు ఆత్మకూరు గ్రామాలలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ నగేష్ ,సత్య గోపాల్ పర్యటించి పత్తి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పత్తి పంట పరిశీలించి రసం పిలిచే పురుగులకు గాను మోనోక్రోటోఫాస్ (1:4 ) మందు : నీరు నిష్పత్తిలో కాండంనికి మందు పూయాలని( స్టీమ్ అప్లికేషన్ )తెలియజేశారు ఈ పద్ధతిని పంట యొక్క 30రోజులు ఒకసారి 60రోజు ఒకసారి 90రోజులు ఒకసారి వరుసగా మూడు సార్లు చేయాలని చెప్పారు.పత్తి పంట పూత పిందా రాలకుండా రైతులకు ఎకరానికి 1కేజీ మెగ్నీసియం సల్ఫేట్ మరియు బోరాన్‌ను 250 గ్రాములు పొడిని నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.అలాగే రాబోయే రోజుల్లో వర్షాలు కురవనట్టుయతే ,మల్టీ-కె ఎరువును ఎకరానికి 1 కిలోల చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఖరీఫ్ లో వేసే కంది పంటలో అంతర పంట గా పెసలు 1:4 నిష్పత్తిలో లో వేసుకోవాలి అని సూచించారు స్వల్పకలికా రకాలు అయిన కంది రకం ఐ సి పి ఎల్-20338 ను మరియు పెసర ఎల్ జి జి- 460,ఎల్ జి జి-407 రకము అంతర పంటలుగా వేసుకోవాలని సూచించారు దీని వల్ల అధిక ఆదాయ పోదడమే కాకుండా భూమి యొక్క సారనికి ఉపయోగం పడుతుంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై.అమీర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిది శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్:వినుకొండ నియోజకవర్గంలోని ఈపూరు మండలం అంగళూరు గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీూఓ), బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పులు, ఇతర తప్పుల సవరణలకు సంబంధించిన వివరాలను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కుటుంబ సభ్యుల పేర్లు జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ ఒకసారి పరిశీలించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి సవరించుకోవాలని ప్రజలకు సూచించారు.

సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సహకరిస్తూ ఓటర్ల జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితత్వంతో రూపొందేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ వివరాలను ధృవీకరించుకొని అవసరమైన పత్రాలతో సవరణలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ప్రియురాలు హత్య



కేసు ఛేధించిన మంగళగిరి రూరల్.. దుగ్గిరాల పోలీసులు
కేసు యొక్క వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
దుగ్గిరాల పాత లాకుల వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమయింది...
మహిళ మెడపై గాయాలు ఉండటంతో హత్యా నేరం కింద కేసు నమోదు చేసాం..
మహిళ యొక్క వివరాలు కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశాం..
దర్యాప్తులో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మాండ్యం ప్రాంతానికి చెందిన మీనాటి మేనకగా గుర్తించాం..
మృతురాలికి వెళ్ళబాడు గ్రామానికి చెందిన వల్లభాపురం చిరంజీవి అనే వ్యక్తితో రిలేషన్ లో ఉంది..
చిరంజీవికి ఈ మధ్యకాలంలో వేరే మహిళతో వివాహం జరిగింది..
ఈ విషయం తెలిసిన మేనక చిరంజీవితో పలుమార్లు గొడవ పడగా పెద్దలు సమక్షంలో 5 లక్షల రూపాయలు మూడు విడతల్లో నష్ట పరిహారం చెల్లించాలని చిరంజీవికి చెప్పారు..
మే 29వ తారీకు మొదటి విడత డబ్బులు తీసుకొనుటకు మేనక గుంటూరు వచ్చింది..
గుంటూరు వచ్చిన రోజు మేనక కు మరియు చిరంజీవికి గొడవ జరగడంతో చిరంజీవి పథకం ప్రకారం లాకుల వద్దకు తీసుకువెళ్లి మేనక గొంతు నులిమి హతమార్చాడు..
దర్యాప్తులో చిరంజీవి హత్య చేసినట్టుగా అంగీకరించడంతో అతన్ని రిమాండ్ కి తరలిస్తున్నాం...

# రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ అమరావతి రైతుల నినాదాలు




**క్రైమ్ కౌంటర్ గుంటూరు జిల్లా బ్యూరో**అమరావతి ప్రాంతంలో వైసీపీ నేతల పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం పెనుమాక సందర్శనకు వచ్చిన వైసీపీ నేతల బృందాన్ని ఉండవల్లి వద్ద రాజధాని రైతులు అడ్డుకున్నారు. వాహనాలు ముందుకు వెళ్లకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'రాజధాని ద్రోహి జగన్, గో బ్యాక్' అంటూ రైతులు నినాదాలు చేశారు. వైసీపీ నేతలు ఏ మొహం పెట్టుకుని రాజధానికి వస్తారని ప్రశ్నించారు. మావిగన్ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి వైసీపీ నేతల పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.
అమరావతిని రాజధానిగా అంగీకరించిన తర్వాతే పర్యటించాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. రైతులను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాజధాని రైతులు, వైసీపీ శ్రేణుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం ఇరువర్గాల మధ్య రాళ్ల దాడులు జరిగాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా, ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయి: రాజధాని రైతులు

ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై వైసీపీ శ్రేణులే కోడిగుడ్లతో దాడి చేశాయని ఆరోపించారు.
అలాగే వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉండవల్లి సెంటర్‌తో పాటు పెనుమాక, కృష్ణాయపాలెం ప్రాంతాల్లో కూడా రైతులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. అమరావతి రాజధాని అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని రైతన్నలు స్పష్టం చేశారు.
మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉన్నప్పటికీ, అమరావతి ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది

# జిల్లా డిఆర్ఓ మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట

## కె.అద్దయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన డివిఎంసి మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,చింతపల్లి లాజర్ బాబు





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా, నరసరావుపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని డిఆర్ఓ కార్యాలయం నందు శనివారం జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ) కె.ఆద్దయ్యా ను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, చింతపల్లి లాజర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ పల్నాడు జిల్లాలోని, జస్టిస్ పుల్లయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని,ప్రతినెల చివరి రోజున దళితవాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించేలా చూడాలని,భూ సమస్యలు ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించేలా చూడాలని,పల్నాడు జిల్లా జస్ట్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటై పది నెలలు గడుస్తున్న మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరగవలసి హుందాగా సోషల్ వెల్ఫేర్ డిడి ఇంతవరకు సమావేశం ఏర్పాటు చేయలేదని వెంటనే సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయించేలా చూడాలని,ఎస్సీ ఎస్టీల పై,మహిళలపై, చిన్నారులపై జరిగే దాడులను అత్యాచారాలను అరికట్టేలా చూడాలని,ఎస్సీ ఎస్టీలపై దాడులు తరిగినప్పుడు బాధితులు రిపోర్టు ఇచ్చిన వెంటనే పోలీస్ వారు కేసులు కట్టడం లేదని కేసులు కట్టేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ కేసులలో సకాలంలో పోలీసు వారు చార్జిషీట్ వేయడం లేదని సకాలంలో చార్జిసీట్ వేసేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితుడి పై పోలీస్ వారు కౌంటర్ కేసులు పెడుతున్నారని అలా జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూ పలు సమస్యలను,డిఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లగా డిఆర్ఓ సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.
డిఆర్ఓను కలిసిన అభినందనలు తెలియజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకులు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్)
చింతపల్లి లాజర్ బాబు తదితరులు ఉన్నారు.

# రాజకీయ పార్టీలతో ఆర్డీవో సమీక్ష సమావేశం

**జులై 14లోపు ఓటరు ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని సూచన**



**చీరాల, జూన్ 27 (క్రైమ్ కౌంటర్):** చీరాల ఆర్డీవో నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.నియోజకవర్గంలోని ప్రతి ఓటరికి బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటరు గుర్తింపు పత్రాలు అందజేసి, దరఖాస్తులను పూర్తి చేయించి జులై 14లోపు సేకరించాలని ఆర్డీవో సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల బీఎల్ఏలు బీఎల్‌వోలకు సహకరించి ప్రతి ఓటరు దరఖాస్తు పూర్తి అయ్యేలా బాధ్యత తీసుకోవాలని కోరారు.బీఎల్ఏలకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, వాటి ద్వారా వారు బీఎల్‌వోలతో కలిసి దరఖాస్తుల సేకరణలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరూ తన ఓటు హక్కు కోల్పోకుండా పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పూర్తవుతుందని ఆర్డీవో పేర్కొన్నారు.
ఈ సమావేశంలో చీరాల తహసీల్దార్ కే. గోపీకృష్ణ, ఎంపీడీవో ఎన్. విజయ, వేటపాలెం తహసీల్దార్ గీతారాణి, ఎంపీడీవో రాజేష్‌బాబు, చీరాల మున్సిపల్ కమిషనర్ కె. డానియల్ జోసఫ్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడ్వకేట్ కీర్తి ప్రసాద్ (టీడీపీ), ఎన్. బాబురావు (సీపీఎం), గూడూరు శివరామ ప్రసాద్ (జనసేన), అరవపల్లి కుమార్, మేడికొండ భరణి రావు (బీజేపీ), యతం మేరిబాబు, అనిల్ (వైఎస్సార్‌సీపీ) మరియు రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు.

## పి-4,సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ):-**నరసరావుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలోని అల్లూరి సీతారామరాజు డీపీఈపీ న్యూ ఎంపీఎల్ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,స్కూల్ ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రవళిక సత్యం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రధానోపాధ్యాయులు నరసింహారావు నాయకత్వంలో పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 విధానం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు,ఆర్వో తాగునీటి ప్లాంట్లు, ఫర్నిచర్,విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వంతో పాటు దాతలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక సేవా సంస్థలు ప్రభుత్వ విద్యాభివృద్ధికి ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు.గతంలో తిలక్ ప్రభుత్వ పాఠశాలలో ప్లేగ్రౌండ్, ఆర్వో ప్లాంట్,ఫర్నిచర్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ అదే పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదికి ప్రవళిక సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్త సహకారంతో పది కంప్యూటర్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు పి-4, సీఎస్ఆర్ నిధుల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతుల త్యాగాలను స్వార్థం కోసం వాడుకోవటం దురదృష్టకరం ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** అమరావతి రైతుల త్యాగాలను వైసీపీ రాజకీయ స్వార్థం కోసం వాడుకోవడం దురదృష్టకరం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్అమరావతి రాజధాని కోసం వేలాది మంది రైతులు చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారి త్యాగాలను వైసిపి రాజకీయ స్వార్థం కోసం వాడుకోవడం అత్యంత దురదృష్టకరమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు.గత ఐదేళ్లలో అమరావతిని నిర్వీర్యం చేసి, రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేసిన వారే ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, యువత భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రన్న నాయకత్వంలో అమరావతి నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రాజధాని రైతుల త్యాగాలు ఏ రాజకీయ పార్టీకి చెందినవి కావని, అవి మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేసిన మహోన్నత త్యాగాలని అన్నారు. అలాంటి రైతులను గతంలో అవమానించి, నేడు వారిపట్ల సానుభూతి నటించడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

అమరావతి రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని, దానిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పష్టం చేశారు.

రైతుల గౌరవాన్ని కాపాడుతూ, అమరావతి అభివృద్ధిని మరింత వేగవంతం చేయడమే ముఖ్యమంత్రి చంద్రన్న లక్ష్యమని ఆయన తెలిపారు.

## నేడు పల్స్ పోలియో.

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: కలెక్టర్ కృతిక శుక్లా.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట(ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)–**ఈ నెల 28వ తేది ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో మందు వేయించాలని కలెక్టర్ కృతిక శుక్లా విజ్ఞప్తి చేశారు.చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.పోలియో చుక్కలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇంకా మిగిలిపోయిన పిల్లలను తదుపరి రెండు రోజులు ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## హాయీ కల్బూరి తెలంగాణ కమిటీ ఏకగ్రీవం.

రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రవణ్ కుమార్ గౌడ్

**జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత హాయీ కల్బూరి మహాసభ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ విస్తరణ, సమాజంలో ఐక్యత, తెలంగాణలో కార్యకలాపాల బలోపేతం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగోల్‌కు చెందిన శ్రవణ్ కుమార్ గౌడ్ ను, ప్రధాన కార్యదర్శి (కార్యాలయం)గా రాజ్‌గోపాల్, ప్రధాన కార్యదర్శి (సంస్థ)గా టి. సుదర్శన్ దేవుడు, ప్రధాన కార్యదర్శి (ప్రమోషన్)గా కప్పల్ రవీంద్ర దేవుడు, కోశాధికారిగా ఆనంద్ దేవుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## భక్తి శ్రద్ధలతో ముస్లింల మొహరం పండుగ



**(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)** (నాయక్)మండల కేంద్రంతో పాటు మండలంలోని చిట్యాల పాపాయిపాలెం గ్రామాల్లో పీర్లపండుగ అత్యున్నత పవిత్రమైన ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారంగా మొహరం మొదటి మాసం మొదటి పవిత్ర మాస మరియు ముస్లింల నూతన సంవత్సరం అస్సాన్ హుస్సేన్ అని ఇస్లామిక్ వీర్ల త్యాగాన్ని స్మరించుకుంటూతెలుగు రాష్ట్రాల్లో దీనిని కుల మతాలకు అతీతంగా పీర్ల సావిడి లైటింగ్లతో అలంకరించి అత్యున్నత పవిత్రంగా పది రోజులు నిర్వహిస్తారు

## ఆటోలపై స్పెషల్ డ్రైవ్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం** : అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్రావు స్థానిక సత్తనపల్లి పట్టణంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహణ గాను అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొత్తం 20 ఆటోలను తనిఖీ చేశారు. వాహనాలను పరిశీలించి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రయాణికుల భద్రతకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆటో డ్రైవర్లకు, యాజమాన్యాలకు సూచించారు. ఆటోలలో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, అన్ని భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని హెచ్చరించారు నాగేశ్వరరావు.తనిఖీల్లో ఏడు వాహనాలకు జరిమానాలు విధించారు వాహనాల జరిమానాలు మొత్తం 18,660/- రూపాయల జరిమానా విధించినట్లు అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రయాణికుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఆటోలలో నిర్దేశిత రవాణా నిబంధనలకు అనుగుణంగా ఉండేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులు సూచించారు.

## ప్రజాదర్బార్ సమస్యలను అడిగి తెలుసుకున్న చీఫ్ విప్ జీవీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిది శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్:** వినుకొండ పట్టణం చీఫ్ విప్ వారి కార్యాలయం నందు శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోగా, ఆయన వారితో నేరుగా మాట్లాడి వినతి పత్రాలను స్వీకరించారు. మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జీవీ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల చెంతకు పాలనను చేర్చడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కూటమి నాయకులు, తరతరలు పాల్గొన్నారు.

## డాక్టర్ మాచర్ల మోహనరావు ఫిర్యాదుపై ఆర్డీవో విచారణ

ప్రజాసంఘాల నాయకులతో కలిసి విచారణకు హాజరైన మోహనరావు



**చీరాల, జూన్ 27 (క్రైమ్ కౌంటర్):** డాక్టర్ మాచర్ల మోహనరావుపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి బాపట్ల జిల్లా చీరాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం విచారణ నిర్వహించారు. డాక్టర్ మోహనరావు ప్రజాసంఘాల నాయకులతో కలిసి విచారణకు హాజరై తమ వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఆర్‌కే శీలం మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడైన డాక్టర్ మాచర్ల మోహనరావుపై జరిగిన దాడి ఘటనపై గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయంలో విచారణ నిర్వహించాల్సి ఉండగా, గతంలో వాయిదా పడిన విచారణను శుక్రవారం చేపట్టినట్లు చెప్పారు.విచారణ సందర్భంగా సిద్ధూరు కాలనీలో జరిగిన, ప్రస్తుతం కొనసాగుతున్న అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను డాక్టర్ మోహనరావు ఆర్డీవోకు వివరించినట్లు ఆర్‌కే శీలం తెలిపారు.


ఈ కార్యక్రమంలో చుండూరు వాసు, నల్లబోతుల మోహన్‌కుమార్ ధర్మ, బత్తుల సామ్యూల్, దామెర్ల శ్రీకృష్ణ, ఊటుకూరి వెంకటేశ్వర్లు, గాదె హరిహరరావు, అచ్యుత్ రామారావు, తన్నీరు విజయ్, ముస్లిం లీగ్ నాయకుడు బషీర్, శవనం సామ్యూల్, దుడ్డు విజయ్ సుందర్, బీరక సురేంద్ర, అవ్వారు ముసలయ్యతో పాటు పలువురు చేనేత నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెరుపు దాడి,ఎస్ఐ బత్తుల గోపాల్



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలో సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో దుర్గి ఎస్సై తన సిబ్బందితో కలసి ముటుకూరు గ్రామ శివారులోని బహిరంగ ప్రదేశాలలో గల పేకాట స్థావరాలపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 7,830/- లు,3 మోటార్ సైకిళ్ళు,3 సెల్ ఫోన్ లను స్వాధీన పరచుకోవడమైనది. ఈ విధంగా దుర్గి మండల పరిధిలో పేకాట,కోడిపందాలు మొదలగు చట్టవ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనే వారిపై మరియు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుర్గి ఎస్ఐ బి.గోపాల్ తెలియజేసినారు .

## ఓటర్ వెరిఫికేషన్ పాల్గొన్న నియోజకవర్గ బీసీ సెల్ గుంజ గంగారం



**(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)** (నాయక్ )పల్నాడు జిల్లా మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఓటర్ లిస్ట్ బూతులెవలు కన్వీనర్లు వెరిఫికేషన్ చేస్తున్న పెద్దకూరపాడు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు గుంజగంగారావు ఈ సందర్భంగామాట్లాడుతూ గ్రామంలోని ఓటర్ల జాబితాలో తప్పులు మరియు ఓటర్ల కొత్త జాబితాలు విషయాలను పరిశీలించుకుని ఓటర్ లిస్టులో తన పేరులను ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులకు సహకరించి ఓటర్ వెరిఫికేషన్ కు సహకరించి తమ ఓట్లు ఓటర్ లిస్ట్ లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలను ఈ విషయాలను గమనించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి బూతులెవలు కన్వీనర్లు అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా వర నందికకు నియామక పత్రం

# అంబేద్కర్ ఆశయ సాధన సమితిలో వర నందికకు కీలక బాధ్యతలు

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ)**–నరసరావుపేట పట్టణంలోని విజయ రెసిడెన్సీలో శనివారం అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాకు చెందిన వర నందికను అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికి,ప్రతి యువతకు చేరవేయాలనే లక్ష్యంతో సమితి దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం,విద్య, స్వాభిమానం వంటి అంబేద్కర్ బోధించిన విలువలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ఉద్యమాల్లో ముందుండి పనిచేస్తే సామాజిక మార్పు మరింత వేగంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గత 15 సంవత్సరాలుగా భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిరంతర ఉద్యమం సాగిస్తున్నామని తెలిపారు.దేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయన చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించడం సముచిత గౌరవమని పేర్కొన్నారు.ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సంతకాల సేకరణ, ప్రజా చైతన్య సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సంస్థలో మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వర నందిక మహిళలను సంఘటితం చేస్తూ అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దళిత మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.దళిత క్రైస్తవుల హక్కుల అంశాన్ని ప్రస్తావిస్తూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వులో సవరణలు చేసి దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిక్కులను 1956లో, బౌద్ధులను 1990లో ఎస్సీ జాబితాలో చేర్చిన విధంగానే దళిత క్రైస్తవులను కూడా చేర్చాలని కోరారు. అదేవిధంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ చట్టం రక్షణ కూడా కల్పించాలని



విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన వర నందిక మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు కాల్వ రవికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా మహిళలను చైతన్యపరిచి అంబేద్కర్ ఆశయాల ప్రచారానికి కృషి చేస్తానన్నారు.సంస్థ చేపట్టే ప్రతి ప్రజాహిత కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.డాక్టర్ అంబేద్కర్ చిత్రాన్ని భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలనే ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.దళితులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత, సామాజిక న్యాయం కోసం సమితి చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వర నందికను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, నరసరావుపేట మహిళా అధ్యక్షురాలు ఉషారాణి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ, నరసరావుపేట మండల అధ్యక్షురాలు నూతి ధనలక్ష్మి, రొంపిచర్ల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కాల్వ.యేసుపాదం, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కొత్త. నరసింహారావు, నకరికల్లు గ్రామ అధ్యక్షులు జాయ్ బాబు,కలివెల.రమేష్, యేసురాజు,భాస్కర్ రావు,మస్తాన్ రావు, శివకుమారి,అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 అర్జీలు.



**క్రైమ్ కౌంటర్ :నరసరావు పేట.(ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)–** ప్రతి నాలుగవ శనివారం నిర్వహించే ప్రత్యేక ప్రజా పిర్యాదు ల కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు.ఎస్సీ, ఎస్టీలు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 ఫిర్యాదులు అందాయి. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంజనా సింహా అధికారులను ఆదేశించారు. అర్జీదారులను సంబంధిత అధికారులు నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధి అవకాశాలు కోరుతూ మరియు ఇతర వ్యక్తిగత సమస్యలతో వచ్చిన దివ్యాంగుల అర్జీలను స్వయంగా వారి వద్దకే వెళ్లి స్వీకరించారు. దివ్యాంగులు స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో అద్దెయ్య,పీజీఆర్ఎస్ నోడల్ అధికారి,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బంక అరుణను యధావిధిగా కొనసాగించాలి




**క్రైం కౌంటర్, సత్తెనపల్లి** హైకోర్టుసత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో పనిచేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ బంక అరుణను యధావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఈనెల 19న ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో గత ఏడాది డిసెంబర్ నెలలో బెల్లంకొండకు చెందిన గర్భిణీ ప్రసవం నిమిత్తం జాయిన్ అయింది. ఆమెకు ఆపరేషన్ చేయాల్సి ఉండటంతో రిస్కు ఫారం మీద సంతకం చేయాలని డాక్టర్ అరుణ కుటుంబ సభ్యులకు సూచించారు. అయితే ఆ సంతకం చేయకుండానే ప్రైవేటు డాక్టర్ వైద్యశాలకు వెళ్లిపోయారు. ఈ విషయంలో వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు అత్యుత్సాహం చూపించి పూర్తిస్థాయి విచారణ జరిపించకుండానే ఆ డాక్టర్ అరుణ వేరే ప్రాంతానికి బదిలీ చేశారు. ఆమె బదిలీ సక్రమం కాదంటూ హైకోర్టును ఆశ్రయించారు అరుణ. హైకోర్టు న్యాయమూర్తి నయాపతి విజయ్ డాక్టర్ బంక అరుణ తన న్యాయవాది ద్వారా దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన అనంతరం బంక అరుణ బదిలీని రద్దుచేసి యధావిధిగా సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. లేదంటే సత్తెనపల్లి సమీప వైద్యశాలలో డాక్టర్ గా అయినా నియమించాలని సూచించారు. అలాగే ఆమెను హిందూపురం బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించిన వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జిల్లా ఉన్నత అధికారులకు కూడా ఈ నోటీసులు పంపారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు డాక్టర్ అరుణ సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలోనే తన విధులను కొనసాగించనున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అరుణ సర్వీస్ రిజిస్టర్లో నమోదు చేసిన నింద నమోదు ను కూడా తొలగించమని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేయకపోతే కోర్టు దిక్కారం కింద వస్తుందని పేర్కొన్నారు.

# అంగళూరు పాఠశాలలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడొద్దు – జీవీ





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిది శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్:** వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, అంగళూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల విధుల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి చదువు, బోధన విధానం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన జీవీ విద్యార్థులతో నేరుగా మాట్లాడి మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందుతున్నదా, భోజనం నాణ్యత ఎలా ఉందని ఆరా తీశారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, భోజనం తయారీ విధానాన్ని కూడా పరిశీలించి, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రతి విద్యార్థికి సమర్థవంతంగా అందేలా ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు చేయూత అందించడం అభినందనీయం-కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మయ్య

**జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూత అందించాలని ఉద్దేశంతో నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మయ్య అన్నారు. )శనివారం హైదరాబాద్ కు చెందిన స్మెరా రూ.6వేల ఆర్థిక సహాయంతో సిద్దిపేట లయన్స్ క్లబ్, ఎస్పిఎల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో రామంచ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.6 వేల నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామంచ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రామంచ పాఠశాల అన్ని పాఠశాలలకు భిన్నంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ దాతల సహకారంతో పాఠశాల సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. ఎస్పిఎల్ వ్యవస్థాపకులు లయన్ వినోద్ ముదాని మాట్లాడుతూ రామంచ ప్రాథమిక పాఠశాలలో 2019లోనే రూ.14వేల విలువగల నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత విద్యా సంవత్సరంలో ఐదువేల నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేసామన్నారు. పిల్లలు తాము అందిస్తున్న సహకారంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సర్పంచ్ భవాని నవీన్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు దాతలు సహకరణ




సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పాఠశాలకు వచ్చి బాగా చదువుకొని తల్లిదండ్రులు గ్రామానికి పేరు తేవాలన్నారు. పాఠశాలలో ఏ సమస్యలున్నా తన దృష్టికి వేస్తే వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైవీ సురేష్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ప్రతినిధులు జోజి, పాండు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సునీత, ఆబేదాబేగం, నాగమణి, వరప్రసాద్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా తమ్మలి రమేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం నూతన కార్యవర్గంలో తమ్మలి రమేష్ కుమార్‌ను వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సంఘం పెద్దలు, నాయకులు, బంధుమిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి, తమ్మలి కులస్తుల సంక్షేమం, ఐక్యత కోసం పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని, యువత అభివృద్ధితో పాటు కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సంఘం పెద్దలు ఆకాంక్షించారు.

## విజయవాడలో కృష్ణాజిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు



**విజయవాడ, జూన్ 27(క్రైం కౌంటర్ స్పోర్ట్స్ న్యూస్)**కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29వ తేదీన సాయంత్రం 2 గంటలకు విజయవాడ సత్యనారాయణపురంలోని రైల్వే క్రీడా ప్రాంగణంలో కృష్ణా జిల్లా జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తెలిపారు. జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు 1-4-2007 తర్వాత పుట్టిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు కడప జిల్లాలోని పులివెందులలో జులై 11, 12 తేదీలలో జరగబోయే 9వ రాష్ట్రస్థాయి అంతర జిల్లాల షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు.

## పోలియ పై అవగాహన ర్యాలీ



**పొన్నలూరు జూన్ 27:** ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని నినాదాలు చేస్తూ స్థానిక ప్రాథమిక వైద్యశాల నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ అంగవైకల్యం కలగకుండా ముందు జాగ్రత్తగా తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని తెలిపారు. 28, 29, 30 తేదీలలో గ్రామంలోని పల్స్ పోలియో బూతుల్లో పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మల్లికార్జున రావు,సునీల్ రెడ్డి, సి హెచ్ ఓ భాస్కరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దవడుగూరు నూతన ఎస్సైగా రాఘవేంద్రప్ప బాధ్యతల స్వీకరణ..!!



**పెద్దవడుగూరు, జూన్ 27:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** స్థానిక పోలీసు స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా రాఘవేంద్రప్ప శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు, జూదం, నాటుసారా, అక్రమ మద్యం రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి, వాటి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, ఇక్కడ పనిచేసిన ఎస్సై ఆంజనేయులు అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ (పీటీసీ)కి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాఘవేంద్రప్పకు స్టేషన్ పోలీసు సిబ్బంది ఘనంగా పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 28న ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: డాక్టర్ పుష్పలత..!!




**పెద్దవడుగూరు, జూన్ 27:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పోలియో రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ పుష్పలత పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు వయసున్న పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్నారులకు భవిష్యత్తులో అంగవైకల్యం కలగకుండా ఉండేందుకు ఈ ముందు జాగ్రత్త చర్య ఎంతో అవసరమన్నారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు రెండు చుక్కల పోలియో మందును వేయించి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యంగా ఉంచేందుకు తల్లిదండ్రులు బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని డాక్టర్ పుష్పలత కోరారు. ఈ ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవడుగూరు, మండలంలో మిన్నంటిన మొహరం సంబరాలు

### మతసామరస్యానికి ప్రతీకగా సాగిన పీర్ల శోభాయాత్ర..!!



**పెద్దవడుగూరు, జూన్ 27:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల వ్యాప్తంగా మొహరం (పీర్ల) పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ముస్లిం సోదరులతో పాటు హిందువులు కూడా కలిసికట్టుగా, కులమతాలకు అతీతంగా ఒకే తాటిపై నిలిచి పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఏటా నిర్వహించే ఈ సంప్రదాయ వేడుకలను ఈ సారి కూడా గ్రామస్తులంతా ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పీర్ల చావిళ్లను (గుడులను) రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దర్శనానికి వచ్చిన భక్తులు పీర్లకు భక్తితో పూలు, చక్కెర, మలీదా ప్రసాదాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యంగా తెల్లవారుజాము నుంచే మండలంలోని వీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. డప్పు వాయిద్యాల మోతలు, మంగళవాయిద్యాల నడుమ పీర్ల సవారీ వైభవంగా ప్రారంభమైంది. గ్రామ వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రను తిలకించేందుకు ప్రజలు ఇళ్లనుంచి తరలివచ్చారు. భక్తులు తమ ఇళ్ల ముందు పీర్ల సవారీ రాగానే దారిపొడవునా నీరు పోసి, సాష్టాంగ నమస్కారాలు చేస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. సాయంత్రం వేళ వేడుకలు మరింత ఉత్కంఠ భరితంగా సాగాయి. మంగళవాయిద్యాల హోరు నడుమ యువకులు, భక్తులు పీర్లను భుజాలపైకి ఎత్తుకుని నృత్యాలు చేస్తూ, జై వీరలంటూ జలది వైపు కదిలారు. ఈ శోభాయాత్రలో ఆయా గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పీర్ల దర్శనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అందరూ ఎంతో సోదరభావంతో ఈ వేడుకలను ఘనంగా ముగించారు.

## జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారిగా అనిత బాధ్యతల స్వీకారం



**జూన్ 27 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సూర్యాపేట జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారిగా అనిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన లక్ష్మణ్ నాయక్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లగా, జనగాం జిల్లా నుంచి అనిత సూర్యాపేటకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ పనితీరు, పరిపాలన అంశాలపై చర్చించినట్లు సమాచారం. జిల్లాలో అక్రమ మద్యం నియంత్రణ, శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని అనిత తెలిపారు.

## ఏపీజీబీ నూతన బ్రాంచ్ బ్యాంకుకు భవనానికిభూమి పూజ



**లింగ సముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండల కేంద్రమైన లింగసముద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన బ్రాంచ్ ఏర్పాటుకు భూమి పూజ - రీజనల్ మేనేజర్ ఇ .వెంకటేశ్వర్లు శనివారంభూమి పూజ నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో గ్రామీణ ప్రజలకు సన్న చిన్న కారు రైతులకు వ్యాపారస్థులకు విస్తృత సేవలు అందించే దిశగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు మూడు నెలల్లోనే మా శాఖ కార్యకలాపాలు ప్రజలందరూ వినియోగించుకునే విధంగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు భట్టారుశెట్టి వెంగయ్య కొణిదెన శ్రీనివాసులు బి.చంద్రం బి .కిషోర్ కాంట్రాక్టర్ ఎస్.కె హజరత్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని రైతులు, నిర్వాసితులతో ముఖ్యమంత్రి సమావేశం.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా...**మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల నుంచి సమావేశానికి వచ్చిన రైతులు.పొలాల మధ్య రైతులు, నిర్వాసితులతో సమావేశమైన సీఎం చంద్రబాబు.సమావేశానికి హాజరైన మంత్రులు నిమ్మల రామానాయుడు, డీబీవీ స్వామి, గొట్టిపాటి రవి కుమార్, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ ఎలక్షన్ బాబు తదితరులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు.భావోద్వేగభరిత వాతావరణంలో సాగిన రైతులతో సీఎం చంద్రబాబు సమావేశం.వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన రైతులు.30 ఏళ్ల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కళ్ల నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురైన రైతులు.ప్రాజెక్టు నిర్మాణంతో పాటు... ఆర్ అండ్ ఆర్ కూడా సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్న వెలిగొండ నిర్వాసితులు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును కోరిన రైతులు.

## బొల్లారంలో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**జూన్ 27 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బొల్లారం డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిర మహిళా శక్తి చీరలను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతిలో స్వయం సహాయక సంఘాలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలతో మరింత అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

# చిన్నారుల భవిష్యతుకు నిధులు కేటాయింపు! ఎం ఎల్ ఏ ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్, మండలంలోనిజి.మేకపాడులో రూ2.6 కోట్లతో నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు అనంతరం అధికారులు, నాయకులతో కలిసి హాస్టల్ భవనంలో ప్రతి రూమును ఆయనపరిశీలించారు. మొత్తం 100 మంది విద్యార్థినులు ఉండేందుకు వీలుగా అన్ని వసతులతో చక్కగా నిర్మించారని మెచ్చుకున్నారు. ఆదర్శ పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఆట స్థలాన్ని చదును చేయడం, త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్, సీసీ కెమెరాలు ఏర్పాటు, పాఠశాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఆవరణలో జంగిల్ క్లియరెన్స్, తదితర సమస్యలను ప్రిన్సిపల్ నయోమి ఆయన దృష్టికి తీసుకురాగా .... త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నయోమి, తహసిల్దార్ మురళి, మండల టిడిపి అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఏపీడబ్ల్యుఈడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, గ్రామపార్టీ అధ్యక్షుడు వరికూటి మల్లికార్జున, సీనియర్ నాయకుడు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాదాని రవీంద్రబాబు, గ్రామనాయకులు ఉప్పతి శ్రీను, గూడపాటి భార్గవ్, నేలపాటి దావీదు, కాలే నాగార్జున, యోగయ్య, యల్లమంద, క్లస్టర్ ఇంచార్జ్ లు గొంది నర్సింగరావు, వంకాయలపాటి మాల్యాద్రి, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెండా లెనిన్, మండల నాయకులు మాదాల రవి, పచ్చవ తిరుపతిస్వామి, చిరంజీవి రెడ్డి, సోమినేని కొండలరావు, బైరపునేని రమణయ్య, ముప్పాళ్ళ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహణ


## ఛత్రపతి శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం

## యువతకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కావాలి : గోగు రవి



జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ గోగు రవి మాట్లాడుతూ, యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం, ధర్మం కోసం పని చేయాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు యువతకు ఆదర్శమని తెలిపారు. సమాజ హితం కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి నైవేద్య కార్యక్రమంలో పాల్గొన్న పెండ్యాల, దారపనేని



పామూరు, జూన్ 27,క్రైం కౌంటర్ నెల్లూరు జిల్లా వైకుంఠపురం లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రదోష వ్రతం సందర్భాన్ని పురస్కరించుకుని స్వామివారికి దేవస్థానం ప్రధాన అర్చకులు నైవేద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ నైవేద్య కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు పెండ్యాల సూర్యనారాయణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను పెండ్యాల సూర్యనారాయణ, దారపనేని చంద్రశేఖర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ వైకుంఠపురం లో వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామి దర్శనంతో భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అని, తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈ ప్రాంతంలో నిర్మించి భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించిన పెండ్యాల సూర్యనారాయణ ను దారపనేని చంద్రశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్ భక్తులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థి స్నేహిత్‌కు స్టడీ మెటీరియల్ అందజేసిన..జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్




జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ మహబూబాబాద్ జిల్లా అనంతారం గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి స్నేహిత్‌కు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, టెలివిజన్ వంటి వాటికి దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేషనల్ సభ్యులు రాజేష్, వీరభద్రం, నవీన్, ప్రసాద్, రాజశేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారీ విద్యాసంస్థల అభివృద్ధికి టీజీఐఐసీ నుంచి రూ.5.40 కోట్ల సీఎస్ఆర్ నిధులు



జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు టీజీఐఐసీ సీఎస్ఆర్ నిధుల కింద రూ. 5.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో రూ. 4 కోట్లతో హాస్టల్, గర్ల్స్ జూనియర్ కాలేజీలో రూ. 75 లక్షలతో ఆడిటోరియం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 15 లక్షలతో డైనింగ్ హాల్, కిచెన్, తారా డిగ్రీ కళాశాలలో రూ. 50 లక్షలతో ప్రహరీ నిర్మించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, ప్రజాప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-



జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, బి ఎల్ ఓ లతో కలిసి నాచారం డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ అర్హులైన ఓటర్ల పేర్లు అక్రమంగా తొలగించకుండా, ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా ప్రత్యేక కార్యక్రమం నాచారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ముందుకు సాగుతుందని తెలిపారు.సర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత రాష్ట్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి ల ఆదేశాల మేరకు మనం ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమన్నారు.పారదర్శకంగా నిష్పక్షపాతంగా సర్ సవరణ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, భోజన పళ్లాల పంపిణీ..

## -ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ తోడ్పడాలి: -ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అనేంట్ డిజిటల్ సంస్థ అందించిన 10 ల్యాప్‌టాప్‌లు, లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్ అందించిన 200 భోజన పళ్లాలు, నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిజిటల్ యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తికావడంతో కొత్త ప్రవేశాలు నిలిపివేయడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



జూన్ 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్): నారాయణఖేడ్ మున్సిపల్ 9వ వార్డులో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా ఈ ప్రత్యేక సర్వే ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారిని గుర్తించి పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించాలని, ప్రజలు, స్థానిక నాయకులు సర్వే అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, బీఎల్‌ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సినిమా



# ఇండస్ట్రీలో నాకు ఇష్టమైన హీరోయిన్ ఆమెనే..

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు హీరోగా దూసుపోయిన నటుడు సుమన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. కానీ ఆ తర్వాత నెమ్మదిగా గ్రాఫ్ తగ్గిపోయింది. ఆ తర్వాత కంటెంట్ ప్రాధాన్యతను బట్టి సహాయ నటుడిగా కనిపించి మెప్పించారు. బుల్లితెరపై పలు సీరియల్స్, వెండితెరపై వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ఇప్పటికీ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన సినీ ప్రయాణం, ప్రాజెక్టులు, తన అభిమాన సహనటి గురించి చెప్పుకొచ్చారు. మంగళూరులో పుట్టి, చెన్నైలో విద్యనభ్యసించి, కోలీవుడ్‌లో అడుగుపెట్టి, టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. “కౌబాయ్”, “లవ్ బాయ్” , మార్షల్ ఆర్ట్స్‌తో “కరాటే బాయ్” వంటి విభిన్నమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నిజాయితీ గల పోలీస్ అధికారిగా, వ్యవస్థ మీద పోరాటం చేసే నాయకుడిగా, అమాయకమైన బావమరిదిగా, అలాగే అన్నమయ్యను ఆశీర్వదించిన వెంకటేశ్వర స్వామిగా పలు మరపురాని పాత్రలతో సుమన్ అలరించారు.ప్రస్తుతం సుమన్ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో చురుకుగా నటిస్తున్నారు. ఇటీవల ఒరియా చిత్రాల్లో కూడా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఒక ఒరియా చిత్రంలో తెలుగు , ఒరియా వెర్షన్లకు ఒకే పాత్రను పోషించే అవకాశం లభించిందని తెలిపారు. వివిధ భాషల్లో సంభాషణలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వాటిని ఇంగ్లీష్ లో వ్రాసుకుంటానని ఆయన వెల్లడించారు. ముగ్గురు అందమైన నటీమణులలో తన బెస్ట్ కోస్టార్ ఎవరని అడిగినప్పుడు, సుమన్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తాను విజయశాంతితో, భానుప్రియతో ఎక్కువగా నటించినట్లు పేర్కొన్నారు. అయితే, తన అభిమాన సహనటి విజయశాంతి అని స్పష్టం చేశారు.వారిద్దరి మధ్య ఉన్న అద్భుతమైన కెమిస్ట్రీ, ఇద్దరూ తమ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ప్రారంభించడం,, “నేటి భారతం” చిత్రం ద్వారా స్టార్‌డమ్ సాధించడం వంటి కారణాలను సుమన్ ప్రస్తావించారు. వారి జోడీ విజయం వెనుక వారి నటన కీలకమని ఆయన అన్నారు. తనకు ఇష్టమైన పాటల గురించి మాట్లాడుతూ, “బావ బావమరిది” చిత్రం నుండి గజ్జగల్లు మన్నది, “20వ శతాబ్దం” చిత్రం నుండి అమ్మని మించిన దైవం ఉన్నదా, తన మొదటి చిత్రం “తరంగిణి” నుండి తరంగిణి ఓ తరంగిణి వంటి పాటలను తనకు ఇష్టమైన పాటలు అని అన్నారు పేర్కొన్నారు.



# పచ్చ యాలకులు, నల్ల యాలకులు..

భారతీయ వంటకాల్లో మసాలా దినుసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ ‘యాలకులు’ అనగానే మనకు వెంటనే నోరూరించే స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీలు గుర్తుకు వస్తాయి. ఆహారానికి మంచి ఫ్లేవర్‌ను ఇవ్వడంలో యాలకులను మించిన సుగంధ ద్రవ్యం మరొకటి లేదు. అయితే యాలకుల్లో మనం ప్రధానంగా రెండు రకాలను చూస్తుంటాం. ఒకటి లేత ఆకుపచ్చ రంగులో ఉండే చిన్న యాలకులు మరొకటి నలుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండే పెద్ద యాలకులు ఈ రెండూ యాలకుల జాతికే చెందినప్పటికీ, వీటి రుచులు, గుణాలు ఆరోగ్య ప్రయోజనాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ఆ తేడాలు ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

రంగు పరిమాణంలో తేడాలు: పచ్చ యాలకులు పరిమాణంలో చాలా చిన్నవిగా, ఆకుపచ్చ రంగులో అందంగా ఉంటాయి. వీటి పైపొర చాలా పలుచగా ఉంటుంది, లోపల చిన్న చిన్న నల్లని గింజలు ఉంటాయి. నల్ల యాలకులు అలా కాదు, ఇవి పరిమాణంలో కాస్త పెద్దవిగా, లావుగా ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి, చాలా గరుకైన మందపాటి పైపొరను కలిగి ఉంటాయి. రుచి, సువాసనలో వ్యత్యాసం: పచ్చ యాలకుల రుచి కొద్దిగా తీపిగా ఉండి, ఘాటైన మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సుగంధభరితమైన వాసనను వెదజల్లుతాయి. కానీ నల్ల యాలకులు కొంచెం ఘాటుగా, ఒక విధమైన పొగ వాసనతో కూడిన గాఢమైన సువాసనను కలిగి ఉంటాయి. వంటకాల్లో వీటి వాడకం ఎలా ఉంటుంది?: పచ్చ యాలకులను సాధారణంగా తీపి పదార్థాలలో (స్వీట్స్) ఎక్కువగా ఉపయోగిస్తారు. పాయసం, ఖీర్, హల్వా, రకరకాల మిఠాయిలు, అలాగే ప్రతిరోజూ తాగే టీ పాలలో మంచి ఫ్లేవర్ కోసం వీటిని వాడుతారు. ఇవి ఆహారానికి అద్భుతమైన సువాసనను,





కొద్దిపాటి తీపిని అందిస్తాయి. మరోవైపు నల్ల యాలకులను మసాలా వంటకాల్లో, ఘాటైన రుచి అవసరమైన కూరల్లో వాడుతారు. బిర్యానీ, పులావ్, దాల్ మఖానీ, నాన్-వెజ్ కూరలు గ్రేవీ కర్రీలలో వీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇది వంటకాలకు చాలా విలక్షణమైన మసాలా రుచిని ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఔషధ గుణాలు: చిన్న యాలకులు (పచ్చ యాలకులు) జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని నమలడం వల్ల నోటి దుర్వాసన పోయి, ఇది ఒక మంచి న్యాచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది. జలుబు, వికారం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి సాయపడతాయి. ఇక పెద్ద యాలకుల (నల్ల యాలకులు) విషయానికి వస్తే, ఇవి కూడా జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా వీటిలోని వేడి చేసే గుణాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి లేదా గొంతులో గరగర వంటి సమస్యల నుండి వేగంగా ఉపశమనం కలిగిస్తాయి. శ్వాసకోశ సమస్యలకు ఇవి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

ధర, లభ్యతలో తేడా: పచ్చ యాలకుల సాగు ఉత్పత్తికి ప్రత్యేక వాతావరణం అవసరం. వాటి ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది కాబట్టి, పచ్చ యాలకులు మార్కెట్లో ఎప్పుడూ కాస్త ఖరీదైనవిగానే ఉంటాయి. నల్ల యాలకులు వాటితో పోలిస్తే కొద్దిగా తక్కువ ధరకు లభిస్తాయి. కాబట్టి వీటిని గరం మసాలా ప్యాకెట్లలో విరివిగా ఉపయోగిస్తుంటారు.


ఈ రెండింటిలో ఏది ఉత్తమం?: నిజానికి, ఈ రెండు రకాల యాలకులకు వేర్వేరు ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తీపి వంటకాలకు పచ్చ యాలకులు ప్రాణం పోస్తే, మసాలా వంటకాలకు నల్ల యాలకులు రుచిని అమాంతం పెంచుతాయి. ఆరోగ్య పరంగా చూస్తే రెండూ అద్భుతమైనవే. కాబట్టి ఈ రెండింటినీ ఒకదానితో ఒకటి పోల్చలేము. మనం చేసుకునే వంటకాన్ని బట్టి వంటగదిలో ఈ రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం.

# బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి

మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి,



నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# శరీరానికి వెరీగుడ్డు.. జింగ్ జింగ్ అమేజింగే..



గుడ్డులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. రోజుకో గుడ్డు వెరీ గుడ్డు అంటారు. గుడ్డును పరిపూర్ణ ఆహారంగా పరిగణిస్తారు. ఇందులో శరీరానికి అవసరమైన దాదాపు అన్ని ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. ఉదయం అల్పాహారంలో గుడ్డు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు.. అంతేకాకుండా.. దానిలో ఉండే ప్రధాన పోషకాల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.. వాస్తవానికి ఆరోగ్యకరమైన అల్పాహారం రోజును శక్తివంతంగా ప్రారంభించడానికి పునాదిగా నిలుస్తుంది. ఇడ్లీ, దోశ వంటి సాధారణ వంటకాలకు ప్రత్యామ్నాయంగా, పోషకాలు నిండిన గుడ్డు అద్భుతమైన ఎంపిక.. గుడ్డును అల్పాహారంలో చేర్చుకోవడం వల్ల శరీరం అనేక ప్రయోజనాలను పొందుతుందని.. ఆహార నిపుణులు చెబుతున్నారు.గుడ్డులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన శరీరానికి వివిధ రకాలుగా సహాయపడతాయి.

గుడ్డు పోషకాలు -- వాటి ప్రయోజనాలు:

ప్రోటీన్లు: గుడ్డు అనేది అధిక-నాణ్యత గల ప్రోటీన్లకు అద్భుతమైన మూలం. ఈ ప్రోటీన్లు కండరాల పెరుగుదలకు, కండరాల మరమ్మత్తుకు, శరీరంలోని కణజాలాల నిర్మాణానికి కీలకమైనవి. అల్పాహారంలో ప్రోటీన్లు తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలిగి, అనవసరమైన చిరుతిళ్ళను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఒకటి.. రెండు గుడ్డు తినడం..మనిషికి రోజుకు ఒకటి లేదా రెండు గుడ్లు తీసుకోవడం ఆరోగ్యకరం. గుడ్డులో ఉండే పచ్చసొనలో కూడా అనేక పోషకాలు ఉన్నందున, దానిని తినడం వల్ల పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. గుడ్డు రుచిని పెంచడానికి కొద్దిగా ఉప్పు, కారం చల్లుకొని తినవచ్చు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In